జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 152 | మంగళవారం 28 అక్టోబరు– 2025 పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

### మొంథా తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్ష..

## ప్రధాని మోదీ ఫోన్, యంత్రాంగానికి కీలక ఆదేశాలు

### మొంథా తుపానుపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష

**సీఎంకు ఫోన్ చేసి వివరాలు అడిగిన ప్రధాని మోదీ**

**కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన తుపాను రేపు రాత్రికి తీరం దాటే అవకాశం ఉందని అంచనా**

**కృష్ణా జిల్లాకు అతి భారీ వర్ష సూచన పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక**




అమరావతి, అక్టోబరు27 (సందేశం టైమ్స్) మొంథా తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా చంద్రబాబుకు ఫోన్ చేసి తుపాను పరిస్థితిపై ఆరా తీశారు. ప్రస్తుతం మొంథా తుపాను కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు సీఎంకు వివరించారు. గంటకు 16 కిలోమీటర్ల వేగంతో ఇది తీరం వైపు కదులుతోందని, రేపు రాత్రికి తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. తుపాను ప్రభావంతో ఈరోజు, రేపు కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

మిగతా 2లో...

### ఏపీ కోస్తాపై మొదలైన

## 'మొంథా' తుపాను ప్రభావం



## ఏపీ తీరం వైపు 'మొంథా' తుపాను

- రేపటికి తీవ్రరూపం దాల్చే అవకాశం
- పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షాలు
- ప్రస్తుతం కాకినాడకు 570 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- తీరం వెంబడి గంటకు 110 కి.మీ వేగంతో గాలులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న విపత్తుల నిర్వహణ సంస్థ

2 లో

### రంగంలోకి ఆమ్రపాలి..

### అధికారుల పరుగులే పరుగులు




కృష్ణా జిల్లా అక్టోబరు27(సందేశం టైమ్స్) మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నారు. తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన మంత్రులు, అధికారులు.. ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటారు. ఇక మొంథా తుఫాన్ నేపథ్యంలో కృష్ణా జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి.. వెంటనే రంగంలోకి దిగారు. ఆమ్రపాలి రాకతో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. జిల్లాకు వచ్చిన

మిగతా 2లో...

### బస్సు దగ్ధం ఘటన..

## డెడ్‌బాడీస్ అప్పగింత పూర్తి

కర్నూలు,అక్టోబరు27 (సందేశం టైమ్స్) కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో నేటితో మృతదేహాల అప్పగింత పూర్తి అయ్యింది. ఈరోజు (సోమవారం) ఉదయం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ (29) మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు అధికారులు. కర్నూలు ఎమ్మార్వో ఆంజనేయులు, పోలీసుల సమక్షంలో కర్నూలు స్మశాన వాటికలో ప్రశాంత్ మృతదేహానికి కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా.. ఈనెల 24న జిల్లాలో జరిగిన బస్సు దగ్ధం ఘటనలో 19 మంది సజీవదహనం అయిన విషయం తెలిసిందే. మృతదేహాలను డీఎన్ఏ నివేదిక ఆధారంగా కుటుంబసభ్యులకు అధికారులు అప్పగించారు. నిన్నటి వరకు 18 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు. శుక్రవారం (ఈనెల



24న) ప్రమాదం జరుగగా అదే రోజు అర్ధరాత్రి రెండు గంటల వరకు డాక్టర్లు 16 బృందాలుగా ఏర్పడి డెడ్‌బాడీస్‌కు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. బంధువుల డీఏఎన్ తీసుకుని అదే రోజు పరీక్ష నిమిత్తం మంగళగిరి ల్యాబ్‌కు పంపించారు. ఆదివారం ఉదయం డీఎన్ఏ రిపోర్ట్లు రావడంతో మృతదేహాలను బంధువులకు అప్పగించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. డీఎన్ఏ రిపోర్టుల మ్యాచింగ్ ప్రకారం మృతదేహాలను వారివారి కుటుంబసభ్యులకు హ్యాండోవర్ చేశారు.

### తుపాను తీరప్రాంతాల్లో

## సహాయక చర్యలు వేగవంతం చేయాలి..

## మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు



అమరావతి, అక్టోబరు27 (సందేశం టైమ్స్) : మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు మంత్రి నారా లోకేష్.ప్రస్తుత సమాచారం ప్రకారం కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. అవసరమైతే కూటమి పార్టీలకు చెందిన కేడర్ ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆజ్ఞాపించారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల కోసం ముందస్తుగా సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఆయా శిబిరాల్లోని నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్.భారీ వర్షాల కారణంగా ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా వైద్యా, ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర వైద్యసేవల కోసం అంబులెన్స్‌లు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఆ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆజ్ఞాపిం చారు. కమ్యూనికేషన్ సమస్యలు తలెత్తకుండా సెల్‌ఫోన్ ఆపరేటర్లు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్.

మిగతా 2లో...

### హారతితో ప్రమాణం

## నకిలీ మద్యం కేసు వేడి



అమరావతి, అక్టోబరు27 (సందేశం టైమ్స్) : ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెద్ద చర్చకు దారితీస్తోంది. అధికార పార్టీ – ప్రతిపక్షం మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి.

మిగతా 2లో...

### సీజేఐగా

## జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ, అక్టోబరు27 (సందేశం టైమ్స్) న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తి గా జస్టిస్ సూర్యకాంత్ నియమితులు కానున్నారు.

మిగతా 2లో...

### పరకామణి కేసు..

## హైకోర్టు కీలక ఉత్తర్వులు





తిరుపతి,అక్టోబరు27 (సందేశం టైమ్స్) తిరుమల పరకామణిలో చోరీకి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.

మిగతా 2లో...

### ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణంలో

## రాజకీయ వ్యాఖ్యలు చేయొద్దు..

### పాలక మండలి విజ్ఞప్తి



విజయవాడ, అక్టోబరు27(సందేశం టైమ్స్): విజయవాడ కనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ పరిధిలో

మిగతా 2లో...

మొదటి పేజీ తరువాయి

# మొంథా తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్ష..

## ప్రధాని మోదీ ఫోన్, యంత్రాంగానికి కీలక ఆదేశాలు

కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అలాగే గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రతీ గంటకు తుపాను కదలికలను గమనిస్తూ, వర్షాలు, వరదలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పంట నష్టం జరగకుండా కాలువ గట్లను పటిష్టం చేయాలని స్పష్టం చేశారు. ప్రధాని కార్యాలయంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని మంత్రి నారా లోకేశ్‌కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ చంద్రకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ కాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు.

జస్టిస్ సూర్యకాంత్ ఎవరు? హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్‌ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ ఆయన ఉన్నారు.

# హారతితో ప్రమాణం నకిలీ మద్యం కేసు వేడి

ఈ వివాదంలో మాజీ మంత్రి జోగి రమేష్(%జీశీస్త్రఱ ఖఎవంష్ట్ర%) కీలకంగా నిలిచారు.

దుర్గగుడి వద్ద హారతి వెలిగించి ప్రమాణం

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఆయన కుటుంబ సమేతంగా చేతిలో హారతి వెలిగించి అమ్మవారిని సాక్షిగా ప్రమాణం చేశారు. తాను ఎలాంటి అవినీతి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడలేదని జోగి రమేష్(%జీశీస్త్రఱ ఖఎవంష్ట్ర%) స్పష్టం చేశారు. "నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి కుట్ర జరుగుతోంది. చాంద్రబాబు నాయుడు(%జష్ట్రుఅనతీుఎుఎబ చీుఱఅబ%) రాజకీయంగా ఎదుర్కోలేక నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రంగంలోకి ఆమ్రపాలి.. అధికారుల పరుగులే పరుగులు

మరుక్షణమే ఫీల్డ్ విజిట్‌తో అధికారులను పరుగులు పెట్టించారు ఆమ్రపాలి.

మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆమ్రపాలికి జాయింట్ కలెక్టర్ నవీన్ వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆర్డర్స్ పాస్ చేశారు.

# పరకామణి కేసు..

# హైకోర్టు కీలక ఉత్తర్వులు

ఈ కేసును లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడంపై ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం వ్యవహారం పై దర్యాప్తు చేయాలని సీఐడీని ఆదేశించింది. డైరెక్టర్ జనరల్ స్థాయికి తగ్గని అధికారిని ఐవోగా నియమించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. పరకామణి కేసు రాజీ వ్యవహారంలో టీటీడీ బోర్డు, అధికారుల పాత్ర పై కూడా దర్యాప్తు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తుల పై దర్యాప్తు చేయాలని డైరెక్టర్ జనరల్ ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రవికుమార్, కుటుంబ సభ్యుల స్థిర,చర ఆస్తులతో పాటు బ్యాంక్ ఖాతాలను పరిశీలించాలని స్పష్టం చేసింది. వారికి సంబంధించిన ఆస్తులను రిజిస్ట్రేషన్ ద్వారా వేరే వారికి ఏమైనా బదలాయించారా? అనే విషయం పై కూడా దర్యాప్తు చేపట్టి.. నివేదికను తదుపరి విచారణలోగా కోర్టు ముందు ఉంచాలని ఏసీబీ, సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా వేసింది.

# ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణంలో

## రాజకీయ వ్యాఖ్యలు చేయొద్దు.. పాలక మండలి విజ్ఞప్తి

ఎలాంటి రాజకీయ విమర్శలు చేయొద్దని పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాజకీయ పక్షాలు అందరికీ ఇదే కీలక విజ్ఞప్తి చేశారు. ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణం పవిత్రమైనదని.. దయచేసి అమ్మవారి ప్రాంగణంలో రాజకీయ ఉపన్యాసాలు, రాజకీయ ఆరోపణలు చేయటం మానుకోవాలని సూచించారు పాలకమండలి సభ్యులు.

దుర్గగుడి ప్రాంగణం, ఘాట్ రోడ్డు, కామదేను అమ్మవారి ఆలయం, కనకదుర్గానగర్ సమీప ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయ అంశాలకు తావులేదని స్పష్టం చేశారు పాలకమండలి సభ్యులు. దేవాలయ సమీపంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని చెప్పుకొచ్చారు. ఆలయాలకు రాజకీయాలను ముడిపెట్టే ప్రయత్నం ఏమాత్రం చేయొద్దని విన్నవించారు. ఈ నేపథ్యంలో ఇంద్రకీలాద్రి దేవస్థానం పాలకమండలి ఓ ప్రకటన విడుదల చేసింది.

మొదటి పేజీ తరువాయి

# ఏపీ కోస్తాపై మొదలైన


# 'మొంథా' తుపాను ప్రభావం

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలపై ప్రారంభమైంది. తుపాను కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరానికి సమీపించే కొద్దీ దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన తాజా వివరాల ప్రకారం, 'మొంథా' తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 18 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 520 కిలోమీటర్లు, కాకినాడకు 570 కిలోమీటర్లు, విశాఖపట్నంకు 600 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

ఈ తుపాను మరింత బలపడి రేపు (మంగళవారం) ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తీరం వెంబడి గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బోరంచ పోచమ్మ ఆశీస్సులు పొందిన ఆర్టీసీ అధికారి



## తార్నాక మెడికల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి అమ్మవారి దర్శనం

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 27సంగారెడ్డి జిల్లా మనూర్ మండల్ బోరంచ గ్రామం మంజీరా నది ఒడ్డున వెలచిన శ్రీ నల్ల పోచమ్మ బోరంచ పోచమ్మ తల్లి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) తార్నాక డివిజన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, నగేష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకట్ రెడ్డి కి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ఆర్టీసీ కార్గో ఇన్‌చార్జ్ డి. సంతోష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ ఆరోగ్యం, సౌభాగ్యం చేకూరాలని పూజారులు ప్రార్థించారు.

# లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక




## సూర్యాపేట జిల్లాలో 93 షాపులు లక్కీ డ్రా ద్వారా ఎంపిక

## 93 మద్యం దుకాణాలకు 2771 టెండర్ల దాఖలు

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణాలు నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025-27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాప్ లు,ఎస్సీ లకు 10 షాప్ లు , ఎస్ టి లకు చెందిన 3 షాప్ లు రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26 వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. లక్కీ డ్రా లో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1 వ తేదీ నుండి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలో గా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సి ఐ లు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

జారీ చేసిన వారు, జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేటలి

వార్తా రూపంలో రాయండి

ఈ ప్రకటన ఆధారంగా రాసిన వార్తా కథనం కింద ఇవ్వబడింది.

**లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక %-% కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్** సూర్యాపేట, అక్టోబర్ 27: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపును లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశ మందిరంలో ఈ లక్కీ డ్రా కార్యక్రమం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025%-%27 సంవత్సర కాలానికి జిల్లాలో మొత్తం 93 మద్యం దుకాణాలు ఉన్నాయని, వీటిలో గౌడ్లకు 27, ఎస్సీ లకు 10, ఎస్టీలకు 3 దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని తెలిపారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి, అక్టోబర్ 23 వరకు దరఖాస్తులను స్వీకరించామని, మొత్తం 2771 టెండర్లు సమర్పించబడ్డాయని వివరించారు. లక్కీ డ్రాలో విజయం సాధించిన వారు డిసెంబర్ 1 నుండి కొత్త లైసెన్సులతో మద్యం దుకాణాలను ప్రారంభించవచ్చని, వారు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. లైసెన్స్ ఫీజులను నిర్దేశిత సమయములోనే చెల్లించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సీఐలు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నార

# అనంతగిరి హరిహర అయ్యప్ప దేవాలయంలో ఘనంగా నిత్య అన్నదానం

# 21వ రోజు భిక్ష స్వీకరించిన 500 మందికి పైగా స్వాములు



అనంతగిరి, అక్టోబర్ 27 (సందేశం టైమ్స్ ప్రతినిధి):మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ, "తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణను నిరంతరం నిర్వహిస్తున్నాము" అని తెలిపారు. ఇప్పటివరకు ఇరవై ఒకటవ (21) రోజుగా కొనసాగుతున్న ఈ అన్నదానంలో 525 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, యరసాని మన్మథ కుమార్, యరసాని రవి, కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను, తోకల మహేష్, ఐ. వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (%+ఎవీజ%) పరిధిలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈరోజు నిర్వహించిన సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాంమోహన్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, చైర్మన్లు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, మెట్టు సాయి కుమార్, %హీూ% ఫహీం తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని నిర్ధారించేందుకు కట్టుదిట్టమైన వ్యూహంతో ప్రతి ఓటరును చేరుకునేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

## ఛట్ పూజ సందర్భంగా ఉత్తర భారతీయులకు చెరుకు పంపిణీ

## చేసిన మాదిరి ప్రిథ్వీరాజ్...



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి ( అక్టోబర్ 27): ఉత్తర భారతీయులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఛట్ పూజ పండుగ సందర్భంగా, ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని ఫౌండేషన్ కార్యాలయంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ఉత్తరాది ప్రజలకు చెరుకును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తూ పరస్పర స్నేహభావంతో జీవిస్తున్నారు. అందరి సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఫౌండేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది అన్నారు. అనంతరం ఉత్తర భారతీయ సోదర సోదరీమణుల ందరికీ ఛట్ పూజ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ ఛట్ పర్వదినం అందరికీ ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## వికలాంగుల హక్కుల చట్టం 2016ను మోతే మండలంలో సమర్థవంతంగా అమలు చేయాలని మోతే మండల ఎస్సై అజయ్ కుమార్ గారికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి.




కేంద్ర ప్రభుత్వం 2016లో వికలాంగుల రక్షణ కోసం తీసుకువచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 ను సమర్థవంతంగా అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మోతే మండల ఎస్సై అజయ్ కుమార్ సోమవారం విజ్ఞప్తి చేశారు . సంఘం నేతలతో కలిసి మోతే మండల ఎస్సై అజయ్ కుమార్ ని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసిన అనంతరం వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్సై అజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా సమాజంలో వివక్షకు గురి అవుతూ ఎన్నో అవమానాలు అవరోధాలు ఎదుర్కొంటున్న వికలాంగుల సామాజిక వర్గానికి అండగా నిలబడాలని వికలాంగుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చట్టాలు తెచ్చిన రాష్ట్రంలో వికలాంగులపై రోజు రోజుకు దాడులు ఆకృత్యాలు పెరిగిపోతున్నాయని అభం శుభం తెలియని మానసిక వికలాంగురాళ్లపై అత్యాచారాలు జరుగుతున్నాయని రాష్ట్రంలో గౌరవప్రదమైన ప్రజాప్రతినిధుల స్థానంలో గ్రామస్థాయి నాయకుల నుంచి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు ఉన్న ప్రజా ప్రతినిధులు వికలాంగులను వైకల్యం పేరుతో దూషించడం దాడులకు పాల్పడుతుండటం తమ వికలాంగుల సమాజానికి ఎంతో బాధిస్తుందని ఎస్సైకి తెలియజేసి వికలాంగుల రక్షణ కోసం ఉన్న వికలాంగుల హక్కుల చట్టం-2016 సెక్షన్ 91 సెక్షన్92 ల గురించి మీ పరిధిలో ఉన్న మేరకు అవగాహన కల్పించి చట్టం సమర్థవంతంగా అమలయ్యే విధంగా కృషి చేయాలని ఎస్సై కి గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా నాయకులు జిల్లా పల్లి శివకృష్ణ సంఘం నాయకులు బొల్లం లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## రాబోయే రెండు రోజులు వర్షాలు

## ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచన



సూర్యాపేట, అక్టోబర్ 27:జిల్లాలో రాబోయే రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గింజ తడవకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అధికారులను ఆదేశించారు. ధాన్యం రక్షణకు అవసరమైన టార్పాలిన్ పట్టాలు కేంద్రాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.సోమవారం నమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఎన్ఐసి హాల్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత కార్యాలయాలు రిజిస్టర్‌లో నమోదు చేసి, వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కారం ఆలస్యమైతే దానికి గల కారణాలను అర్జీదారులకు వివరించాలని సూచించారు.వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులను ముందస్తుగా అప్రమత్తం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తడవకూడదని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి సందర్భంగా మొత్తం 36 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 9, వివిధ ఎంపీడీవో కార్యాలయాలకు 5, జిల్లా పంచాయతీ అధికారికి 4, ఇతర శాఖలకు 18 దరఖాస్తులు వచ్చాయని, సంబంధిత అధికారులకు పంపినట్టు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, సిపిఓ కిషన్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ వెల్ఫేర్ అధికారులు దయానందరాణి, శంకర్ శ్రీనివాస్ నాయక్, హౌసింగ్ పిడి సిద్ధార్థతో పాటు పలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.జారీ చేసిన వారు: జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట.

## జిల్లా కలెక్టర్ టీచర్‌గా మారి విద్యార్థులను ప్రేరేపించారు

## కేజీబీవీ టంగళ్ళపల్లి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ - విద్య, పోషకాహారం పై దృష్టి





రాజన్న సిరిసిల్ల :రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీమతి గరిం క అగర్వాల్ గారు శనివారం టంగళ్ళపల్లి మండలంలోని లికస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (%ఖ+దీఎ%)లిను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల అభ్యాసం, పోషకాహారం, పరిశుభ్రత పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. తన పర్యటనలో కలెక్టర్ గారు పాఠశాలలో వడ్డించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, మెనూ ప్రకారం పోషకాహారం అందుతోందా లేదా అన్నది ధృవీకరించారు. గుడ్లు, కూరగాయలు, ధాన్యాలు తదితర ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలని సూచించారు.తరువాత 9వ తరగతి విద్యార్థులకు ఫోటోసింథసిస్ (ప్రకాశ సంయోగ క్రియ) పాఠం బోధించి, వారిని ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సహించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ౧ "మంచి చదువుతోనే జీవితంలో ఎదుగుదల సాధ్యమవుతుంది. ప్రభుత్వం మీ భవిష్యత్తు కోసం అన్ని విధాలా అండగా ఉంటుంది" అని తెలిపారు.అదేవిధంగా పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, శ్రేయస్సు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, నమ్మకాన్ని నింపింది.

## అనంతగిరి హరిహర అయ్యప్ప దేవాలయంలో ఘనంగా నిత్య అన్నదానం - 21వ రోజు భిక్ష స్వీకరించిన 500 మందికి పైగా స్వాములు



అనంతగిరి, అక్టోబర్ 27 (సందేశం టైమ్స్ ప్రతినిధి): మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ, "తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణను నిరంతరం నిర్వహిస్తున్నాము" అని తెలిపారు.ఇప్పటివరకు ఇరవై ఒకటవ (21) రోజుగా కొనసాగుతున్న ఈ అన్నదానంలో 525 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, యరసాని మన్మధ కుమార్, యరసాని రవి, కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను, తోకల మహేష్, ఐ. వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోరక్షకుల పై జరుగుతున్న దాడులను కండిస్తూ నిరసన




సందేశం టైమ్స్:-పుల్కల్ మండలం ప్రతినిధి అక్టోబర్ 27 సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్ మండలంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోరక్షకుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన చేయడం జరిగింది. మరియు %వీ=ా% గారికి మెమోరన ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గోరక్షకులపై దాడులు చేస్తున్నటువంటి దుండగులను వెంటనే శిక్షించాలి. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ సంగారెడ్డి జిల్లా సంయోజక్ పల్లె ప్రభుకుమార్ గౌడ్, మరియు చౌటకూర్ మండల గోరక్ష ప్రముక్ చంద్ర శేఖర్,%దీజీవీ% మండల అధ్యక్షులు మర్రి మహేష్, నాయకులు మహేష్, శ్రీనివాస్,బాలు ,ఆంజనేయులు, వంశీ, చందు ,ప్రవీణ్ , సతీష్, గంగారాం, రుషి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో 274 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






సూర్యాపేట: ఈ వానాకాలం ధాన్యం సేకరణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 274 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 40 వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు, మూడు రోజులు "మొంథా" తుఫాన్ ప్రభావం సూర్యాపేట జిల్లాలో తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీ స్థాయిలో అధికారులు తుఫాను అప్రమత్త చర్యలు చేపట్టారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లను ఉపయోగించేందుకు రైతులను చైతన్యపరిచినట్లు చెప్పారు. రాబోయే రెండు రోజులు వరి కోతలు నిలిపి వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, లితుఫాన్ ప్రభావం కారణంగా రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు జిల్లా అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.లి ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరిగేలా కేంద్రాల్లో అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, "మొంథ తుఫాన్" ప్రభావం కొమరంభీం, ములుగు, భూపాలపల్లి, కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలలో ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నదని తెలిపారు. తుఫాన్ తగ్గే వరకు రైతులు వరి కోతలకు వెళ్ళరాదని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, పత్తి, మొక్కజొన్న సేకరణల్లో తేమ శాతం 8%-%12%లోపే ఉండ?? జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్‌లు, వ్యవసాయ అధికారులతో వెబ్‌ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నడుమ ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచాలని, కాంటాలైన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాల్సిందిగా సూచించారు. ఇంకా పత్తి తడవకుండా సీసీఐ కేంద్రాల్లో సేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పక్క రాష్ట్రాల ధాన్యం జిల్లాలోకి రాకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డీఎస్ఓ మోహన్ బాబు, సివిల్ సప్లై మేనేజర్ రాము, డీఏవో శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, డిసిఓ పద్మ, ఏపిడి సురేష్, సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ బెనర్జీ, ఏఎస్ఓ శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చంద్రంపేట సమస్యల పరిష్కారానికి కృషి



నెల్లిమర్ల, అక్టోబరు27(సందేశం టైమ్స్): చంద్రంపేట గ్రామంలో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదేశాలు జారీ చేశారు. ఆ గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ఆమెను కలిశారు. గ్రామ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి కొత్త భవనం ఉన్నా శిథిలావస్థకు చేరుకున్న పాత భవనంలోనే కొనసాగిస్తున్నారని తెలిపారు. దీనిపై ఆమె ఐసీడీఎస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి.. వారం రోజుల్లోగా అంగన్‌వాడీ కేంద్రాన్ని కొత్త భవనంలోకి మార్పుచేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో శిథిల స్థితికి చేరుకున్న విద్యుత్ స్తంభాలను తక్షణమే మార్పు చేయాలని ఆ శాఖ డీఈకి ఆదేశించారు.

# పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శన



అక్టోబరు27(సందేశం టైమ్స్):కాట్రేనికోన మండల పరిధిలోని తీర ప్రాంత మత్స్యకార గ్రామమైన బలుసుతిప్ప గ్రామంలో బహుళ ప్రయోజన తుపాన్ ఆశ్రమ భవనాన్ని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సందర్శిం చి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను పునరావాస కేంద్రాల్లోని విభాగాలు, తాత్కాలిక నివాసం ద్వారా తీర ప్రాంత ముంపు బాధితులకు తక్షణ భద్రత, ఆరోగ్య పరిరక్షణ,ఆహార భద్రత, తాత్కాలిక నివాసం పూర్తిస్థాయిలో కల్పనకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాన్ని అత్యంత పరిశు భ్రంగా ఉండేటట్లు తీర్చిదిద్దాలన్నారు. తుపాను పున రావాస కేంద్రం లోని వివిధ భాగాలు ముంపు బాధితు ల తాత్కాలిక నివాసానికి అన్ని ఏర్పాట్లు చేయా లన్నారు. తుపాను పునరావాస కేంద్రం తుఫాను, వరదల వల్ల నివాసాలు కోల్పోయిన ముంపు బాధితులకు తాత్కాలిక వసతి ఆహార, భద్రత, ఆరోగ్య సేవలు అందించి అన్ని విధాల ఆదుకునే దిశగా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులు నివాసం ఉండే ప్రాంగణం గదులను కుటుంబాల అవసరానికి అనుగుణంగా ఉంచాలన్నారు. వంటశాల పరిశుభ్రంగా నిర్వహించాలని, ముంపు బాధితులకు ఉచిత ంగా ఆహారం, సురక్షిత తాగునీరు, పిల్లలకు పాలు సరఫరా చేయాలన్నారు. తాత్కాలిక టాయి లెట్లు, శానిటేషన్ సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని అన్నారు. ఆరోగ్య శిబిరాల ద్వారా రోగనిర్ధారణ, ప్రాథమిక వైద్య సహాయం, అత్యవసర మెడికల్ కిట్, మాత శిశు ఆరోగ్య సేవలు అందిం చాలని అన్నారు. భారీ వర్షాలు నీటి ముంపుతో అనా రోగ్య సమస్యలు తలెత్తకుండా తాగునీరు, వైద్య పరమైన సాయం అందించాలని అధికారులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి కిరణ్, ప్రత్యేక అధికారి జి.మమ్మీ, ఎస్ఐ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా క్యాండిల్ ర్యాలీ ఘనంగా




అనంతగిరి, అక్టోబర్ 27 (సందేశం టైమ్స్): పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అనంతగిరి పోలీస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.ర్యాలీ అనంతగిరి పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై ప్రధాన రహదారుల గుండా సాగి అనంతగిరి సెంటర్ నందు ముగిసింది. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ ం "దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులు మనందరికీ స్ఫూర్తి ప్రదాతలు. ప్రజల భద్రత కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి," అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉ ంటుందని, వారి త్యాగాలను గుర్తుంచుకుంటూ ప్రతి పోలీస్ అధికారి ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్నవారు మౌనం పాటించి అమరవీరుల ఆత్మలకు శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రభుత్వ విద్యలో సమగ్ర మార్పులు అవసరం




గుంటూరు : అక్టోబరు27(సందేశం టైమ్స్): ప్రభుత్వ విద్యారంగంలో ఎంతసేపూ ఉపాధ్యాయులనే బాధ్యులను చేస్తూ మార్పులెన్ని తెచ్చినా అది సంపూర్ణ విద్యా సాధనకు దోహద పడదని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుల ఎ.ఎన్.కుసుమకుమారి అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుసుమ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య ఫరిడవిల్లాలంటే ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టి బాధ్యత వహించాలని చెప్పారు. దీనిని వదిలేసి కేవలం ఉపాధ్యాయులపై భారంమోపడం, నిందించడం ప్రభుత్వ విద్యారంగాన్ని, పతనానికి దిగజార్చుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణలు, తనిఖీలు, పరీక్షలు తప్ప ప్రభుత్వం, తల్లిదండ్రుల విధానం ఏమి మారిందని%% జవాబుదారీతనం ఎక్కడుందని ప్రశ్నించారు. ప్రభుత్వం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులలో సమిష్టి జవాబుదారీతనం పెరిగితే ప్రభుత్వవిద్య విలసిల్లుతుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్రప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు కోరుతూ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు, క్లోజర్లు జాప్యం లేకుండా వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు కోశాధికారి ఎమ్‌డి.దౌల, కార్యదర్శి సి.హెచ్ ఆదినారాయణ, కె.సాంబశివరావు, టి.ఆంజనేయులు, ఎమ్‌డి.షకీలాబేగం, ఎం.గోవిందయ్య, కేదార్నాథ్, కె.కామాక్షి, కె.రంగారావు, బి.ప్రసాద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ అడవి శ్రీనివాసరావు, ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రేమ్‌కుమార్, ఎం.కోటిరెడ్డి జి.జితేంద్ర పాల్గొన్నారు.

# వ్యాన్, బైక్ ఢీ..పేలిన ఆయిల్ ట్యాంక్



రామభద్రపురం, అక్టోబరు27(సందేశం టైమ్స్):రామభద్రపురం బైపాస్ రోడ్డులో అర్థరాత్రి పెను ప్రమాదం తప్పింది. ద్విచక్రవాహనాన్ని వ్యాన్ ఢీనడంతో ద్విచక్రవాహ నం ట్యాంకర్ పేలింది. దీంతో మంటలు చెలరేగడంతో వ్యాన్, ద్విచక్రవాహనం దగ్ధమయ్యాయి. ప్రమాదంలో సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. పాచిపెంట మండలంలోని గడివలస గ్రామానికి చెందిన బెవర అప్పలనాయుడు ద్విచక్ర వాహనంపై బాడంగి మండలంలోని రౌతువానివలస అత్తగారింటికి వెళ్తున్నాడు. అదే సమయంలో విజయనగరం నుంచి సాలూరు వైపు గోనెసంచుల లోడుతో వ్యాన్ వెళ్తోంది. ఈ క్రమంలో వ్యాన్ సాలూరు నుంచి రామభద్రపురం వస్తున్న బైకును ఢీకొంది. దీంతో బైక్ వ్యాన్ కింద ఉండిపోయింది. ఆ సమయంలో ద్విచక్రవాహనం ట్యాంకరు పేలిపోవడంతో పెట్రోల్ బయటకు వచ్చి మంటలు చెలరేగాయి. ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి తుల్లిపోయి పక్కనపడిపోయాడు. ఎగిసిపడిన మంటలకు వ్యాన్‌తోపాటు, ద్విచక్రవాహనం కాలిబూడిదయ్యాయి. ద్విచక్రవాహన చోదకుడి తల, కాలుపైన గాయాలుకావడంతో 108లో బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యాన్‌లో ఉన్న ఇద్దరు కూడా ప్రమాదం నుంచి బయటపడ్డాడు. సమాచారం అందిన వెంటనే బాడంగి అగ్నిమాపక అధికారి రాంసూర్యారావు ఆధ్వర్యంలో సిబ్బంది వచ్చి వ్యాన్‌లోని గోనెసంచులకు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం వరకు మంటలు చెలరేగుతున్నాయి. ఎస్ఐ వెలమల ప్రసాదరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేశారు. అయితే ఇంత ఘోర ప్రమాదంలో కూడా ఎవరికి ప్రాణాపాయం లేకపోవడంతో అక్కడ ఉన్నవారంతా ఊపిరిపీల్చుకున్నారు.

# తుఫాన పట్ల అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్



ధర్మవరం, అక్టోబరు27(సందేశం టైమ్స్): మొంథా తుఫాన కారణం గా రాబోవు నాలుగురోజులు భారీ ఈదురుగాలులతో వర్షాలు కురి సే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దా ర్ సురేశబాబు తెలిపారు. ఆయన స్థానిక తహసీల్దార్ కా ర్యాలయంలో వీఆర్ఓలతో సమావేశమయ్యారు. తుఫాన ప్రభా వం తీవ్రంగా ఉందని, మట్టిమిద్దెలలో ఎవరూ నివాసం ఉండరా దన్నారు. పరిస్థితి తీవ్రత తగ్గే వరకు ప్రభుత్వ భవనాలలో ఉండాల న్నారు. చెట్లకింద, కరెంటు స్తంభాల కింద ఉండకూడదన్నారు. గర్భి ణుల పరిస్థితిని ఆశాకార్యకర్త లేదా ఏఎనఎం కు తెలపాలన్నారు. నీరున్న చెరువులు, కాలువ వద్దకు వెళ్లవద్దన్నారు. ఎలాంటి అసా ధారణ పరిస్థితి ఉన్నా తహసీల్దార్ కార్యాలయం కంట్రోల్ రూమ్ ఫోన నంబర్ 9553929724కు సమా చారం అందించాలన్నారు. చిత్రావతి నది ప్రాంతాలలో ఉన్న వీఆర్వోలు, ప్రజలు రాబోవు తుఫాన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

# దయనీయంగా గిరిజన పాఠశాలలు



అమరావతి బ్యూరో : అక్టోబరు27(సందేశం టైమ్స్):రాష్ట్రంలో గిరిజన సంక్షేమ, ఆశ్రమ, గురుకుల, ఏకలవ్య, పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉందని, తక్షణమే వీటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య లేఖ రాశారు. గిరిజన సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందాల్సిన గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పిల్లలు అనారోగ్యం పాలై విగత జీవులుగా మారడం బాధాకరమన్నారు. ఏటా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ నిర్వహిస్తున్న వైద్య పరీక్షల్లో వందల మంది గిరిజన బాలబాలికలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తింపబడినప్పటికీ శాశ్వత నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమన్నారు.

సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతులపై దృష్టి : కాంగ్రెస్ పార్టీ డిమాండ్

సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఏజెన్సీ బడుల్లో పిల్లల వరుస మరణాలు ఆందోళన కరమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇవి ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలన్నారు. చంద్రబాబు 16 నెలల పాలనలో 21 మంది పిల్లలు చనిపోయారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. వరుస మరణాలు కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

# మూడు ట్రావెల్స్ బస్సులు సీజ్



అక్టోబరు27(సందేశం టైమ్స్):ముమ్మిడివరం

కర్నూలు ట్రావెల్ బస్ ఘటన నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మండలంలోని అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద రాత్రి చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మూడు ప్రయివేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసి సీజ్ చేశామని, అలాగే నాలుగు బస్సులపై ఇతర కేసులు నమోదు చేసి రూ.20,000 వేలు అపరాధ రుసుము విధించామని జిల్లా రవాణా శాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. సీజ్ చేసిన మూడు బస్సులలో అనధికారికంగా సీట్ల మార్పిడి చేసినట్లు గుర్తించామని, ఇది మోటారు వాహనాల చట్టం ఉల్లంఘన కింద మూడు బస్సులను సీజ్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అప్పగించామని శ్రీనివాసరావు తెలిపారు. సీజ్ చేసిన బస్సులు యానాం నుంచి హైదరాబాద్ కి నిత్యం తిరుగుతున్నాయని, ఇకపై తనిఖీలను ముమ్ముర౦ చేస్తామని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జ్యోతి సురేష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్లలో సమస్యల కూత



పలాస/ ఇచ్ఛాపురం/నరసన్నపేట/జలుమూరు, అక్టోబరు27(సందేశం టైమ్స్):జిల్లాలో అమృత్‌భారత్ పథకం కింద పలు రైల్వేస్టేషన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ పనులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా పూర్తికావడం లేదు. తాగేందుకు నీరు ఉండదు. విశ్రాంతి తీసుకుందామంటే గదులు ఉండవు. కొన్నిచోట్ల ప్లాట్‌ఫాంలపై పైకప్పులు లేవు. మరుగుదొడ్లకు నిత్యం తాళాలు వేసి ఉంటాయి. అత్యవసర వేళ ప్రయాణికులు ఆరుబయటకు పరుగెత్తాల్సిన పరిస్థితి. కొత్త పనుల పేరిట పాత విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు కూల్చేసిన అధికారులు వాటి స్థానంలో తాత్కాలిక ఏర్పాట్లు చేయలేదు. అరకొర సదుపాయాలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

పలాస రైల్వేస్టేషన్‌లో వసతుల్లేవ్

అమృత్‌భారత్ పథకం కింద పలాస రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు రెండున్నరేళ్ల కిందట రూ.24.5 కోట్ల నిధులు విడుదలయ్యాయి. అయితే, ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రైల్వేస్టేషన్‌లోని రెండు ప్లాట్‌ఫాంలకు గ్రానైట్ ఫ్లోరింగ్, షెల్టర్లు వేస్తున్నారు. ఇంకా మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ఆదాయం వచ్చే షాపులను ఏర్పాటు చేశారే తప్ప ప్రయాణికులకు అవసరమయ్యే వసతులను మాత్రం రైల్వే అధికారులు మరిచిపోయారు. ఒకటో నెంబరు ప్లాట్‌ఫాంను టిక్కెట్ కౌంటర్ కార్యాలయానికి మార్చాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నా ఇంకా పనులు చేపట్టడం లేదు. కొత్త ఫుట్‌పాత్‌బ్రిడ్జి నిర్మాణం, కొత్త ప్లాట్‌ఫాం ఏర్పాటు, స్టేషన్‌ను ఆధునికీకరించడం వంటి పనుల్లో పురోగతి లేదు. కేవలం స్టేషన్‌కు ముందు భాగంలో అరకొరగా పనులు చేపట్టారు. మొత్తం పనులు పూర్తి కావాలంటే కనీసం మరో రెండేళ్ల సమయం పట్టే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వ పాలనలో వాటిని పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పెద్దేవంలో ఆగని గేదెల మరణాలు



తాళ్లపూడి, అక్టోబరు27(సందేశం టైమ్స్): పెద్దేవంలో అంతుచిక్కని వ్యా?ధితో గేదెలు మృత్యువాత పడుతూనే ఉన్నాయి. అయినా అధికారులు చేపట్టిన చర్యలు శూన్యం. నేటి వరకూ సుమారు 48 గేదెలు మృత్యువాతపడ్డాయి. గేదెలకు వైద్యం చేస్తున్నప్పటికీ యండపల్లి నాగేశ్వరరావు, పోలినాటి శ్రీనివాసరావు, కేతవరపు సొంయరాంలకు చెందిన గేదెలు మృత్యువాతపడ్డాయి. గేదెలు ఎందుకు చనిపోతున్నా యన్నది నేటికీ తేలలేదు. దీంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బాధితులకు ప్రభుత్వం పరిహారం అందించా లని ఉప సర్పంచ్ తోట రామకృష్ణ ఆదివారం డిమాండ్ చేశారు.

# తగ్గిన పత్తి దిగుబడి



సాలూరు అక్టోబరు27(సందేశం టైమ్స్):భారీ వర్షాలకు పత్తిరైతు చిత్తైయ్యాడు. ఎక్కువ వర్షాల వల్ల పంట పూర్తిగా దిగుబడి తగ్గడంతో రైతులు కన్నీరుమున్నీరై రోధిస్తున్నారు. మండలంలో సుమారు 1500 ఎకరాల వరకు పత్తి పంటను సాగు చేస్తున్నారు. పత్తి విత్తనాలు మొదలుకొని ఎరువులు, రసాయనాలు, కలుపుతీత, తదితర అన్ని ఖర్చులు కలిపి ఎకరానికి రూ.30వేలు నుంచి రూ.40 వేలు వరకు రైతులు పెట్టుబడులు పెడుతున్నారు. కౌలు రైతులు అదనంగా రూ.10వేలు నుంచి రూ.12 వేలు వరకు అదనంగా పెట్టుబడులు పెడుతున్నారు. పత్తి పంట మొదట కాయలు, పూత మంచిగా పెరగడంతో ఈ ఏడాది మంచి ఆదాయం వస్తుందని ఆశతో రైతులు ఎంతో ఆనంద పడ్డారు. అయితే గత కొన్ని రోజులుగా నిత్యం వర్షాలు కురుస్తుండడంతో రైతుల ఆశలు ఆవిరైపోతున్నాయి. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలకు పత్తి మొక్కలు ఎర్రబడి పత్తి కాయలు కుళ్లిపోతున్నాయి. మరోపక్క కాయలు పగిలి పత్తిని తీసుకొనేందుకు వీల్లేకుండా పోయింది. వర్షాలకు పత్తి తడిసి తీయలేని పరిస్థితికి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న కొద్దిపాటి పత్తిని కూలీలతో అధిక కూలీని ఇచ్చి తీయించుకొని ఆరబెట్టుకుంటున్నారు. గతేడాది ఎకరానికి పత్తి పంట ఎనిమిది నుండి పది క్వింటాలు వరకు దిగుబడి వచ్చేంది. కానీ ఇప్పుడు ఈ అకాల వర్షాలతో ఎకరానికి రెండు నుండి మూడు క్వింటాలు వస్తాయో రావోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు తీసిన పత్తిని ఆరబెట్టుకోవడానికి కూడా ఏ రోజు పూర్తిగా ఎండ ఎక్కిన దాఖలాల్లేవు. దీంతో చాలామంది రైతులు ఇళ్లల్లోని ఆరబెట్టుకునే పరిస్థి తులు దాపురించాయి. అలాగే ధర కూడా అమాంతంగా పడి పోయింది. రూ.4వేలు నుంచి రూ.5500 వరకే ప్రస్తుతం వ్యాపారులు అడుగుతున్నారు. ఇదే పత్తి పంట గతేడాది రూ.7200 నుండి రూ.12వేలు వరకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. కానీ అటువంటి పరిస్థితులు ఈ ఏడాది మచ్చుకైనా ఎక్కడా కనిపించడం లేదు. వస్తున్న దిగుబడులకు మార్కెట్లో కనీసం ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి.

# నా కూతురి ప్రాణాలు కాపాడండి

## తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద విద్యార్థిని వైద్య సాయం చేసి ఆదుకోవాలని దాతలకు తల్లి వేడుకోలు



బోనకల్, అక్టోబరు27(సందేశం టైమ్స్): ఆ కుటుంబాన్ని కష్టాలు వెంటాడుతున్నాయి. కొన్ని నెలల క్రితం ఓ ప్రమాదంలో భర్త చనిపోగా.. ఉన్న ఒక్కగానొక్క కూతురు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితమయింది. కూలీ పనులు చేసే ఆ తల్లి తన కుమార్తె వైద్యం కోసం ఇప్పటికే శక్తికి మించిన అప్పులు చేసింది. అయినా కూతురి ఆరోగ్యం మెరుగు కాకపోవడంతో దాతల సాయం కోసం అర్థిస్తోంది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తాటికొండ లాజరు, మరియమ్మ దంపతులకు అపర్ణ ఒక్కగానొక్క కుమార్తె. 2019లో మధిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివే సమయంలో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆస్పత్రికి తీసుకెళ్లగా తనకు లివర్ సంబంధిత వ్యాధితో పాటు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయని తేలింది. అప్పటినుంచి తప్పని పరిస్థితుల్లో చదువుకు స్వస్తి చెప్పి ఇంటికే పరిమితమైంది. కూతురి వైద్యం కోసం తల్లిదండ్రులు తమ శక్తికి మించి అప్పులు చేశారు. అలాంటి కష్ట సమయాల్లో ఆరు నెలల క్రితం కుటుంబ పెద్ద అయిన అపర్ణ తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తల్లి ఒకవైపు కూలీ పనులకు వెళ్తూనే.. మరోవైపు అనారోగ్యంతో ఉన్న కూతురిని చూసుకుంటోంది. కానీ సరైన చికిత్స అందకపోవడంతో అపర్ణ లివర్ పూర్తిగా దెబ్బతిన్నది. దాంతోపాటు ఇతర అవయవాలు కూడా సరిగా పని చేయడం లేదని వైద్యులు తెలిపారు. దీంతో నిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్యం చేయించారు. అయినా ఆరోగ్యం మెరుగు కాకపోవడం, ఆరోగ్యశ్రీ పరిమితి కూడా దాటడంతో ఇప్పుడు పూర్తిగా డబ్బులు కట్టి వైద్యం చేయించుకోవాలని వైద్యులు చెప్పారు. అపర్ణకు లివర్‌తో పాటు మరో మూడు సర్జరీలు చేయాల్సి ఉంటుందని, అందుకు రూ.లక్షల్లో ఖర్చు అవుతుందని తెలిపారు. చేసిన అప్పులు తీర్చలేక దయనీయ పరిస్థితిలో ఉన్న మరియమ్మ తమ కూతురిని బతికించాలని, వైద్యం చేయించి మానవత్వం చాటుకోవాలని దాతలను వేడుకుంటోంది.

# నారాయణపేటలో దారుణం..

## తల్లిని నరికి చంపిన కొడుకు




నారాయణపేట అక్టోబరు27(సందేశం టైమ్స్):: నవ మాసాలు మోసి, కని పెంచిన తల్లిని కొడుకు పారతో నరికి బండరాయితో మోది చంపిన ఘటన కొత్తపల్లి మండలం గోకుల్ నగరంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు స్థానికుల నుంచి వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు.వివరాల్లోకి వెళ్తే.. కొన్ని నెలలుగా తల్లి, కుమారుడికి గొడవలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఆ గొడవల నేపథ్యంలోనే హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

# కర్నూలు బస్సు ప్రమాద..

## మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేత



గద్వాల న్యూటౌన్, అ అక్టోబరు27(సందేశం టైమ్స్): ఈ నెల 24న ఏపీలోని కర్నూలు జిల్లాలో జరిగిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు గద్వాల ఆర్డీవో అలివేలు కర్నూలుప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబసభ్యులకు రూ. 5 లక్షల చొప్పున చెక్కుల్ని అందజేశారు. మృతులు చందనమంగ, సంధ్యారాణి(హైదరాబాద్), మేఘనాథ్(కోదాడ), అనూష(నల్గొండ), బొంత ఆదిశేషగిరిరావు(హైదరాబాద్), కెనుగ దీపక్(రాయగడ్) కుటుంబసభ్యులు ఈ ఎక్స్‌గ్రేషియా అందుకున్నారు.

# ప్రాణం తీసిన శునకం



సత్తుపల్లి రూరల్, అక్టోబరు27(సందేశం టైమ్స్):: రహదారిపై అడ్డంగా పరుగెత్తిన శునకం.. రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ ప్రాణం పోవడానికి కారణమైంది. రోడ్డుపై ద్విచక్రవాహనం(స్కూటర్)లో వెళుతుండగా హఠాత్తుగా ఓ శునకం అడ్డురావడంతో కంగారుపడిన ఓ మహిళ తన వాహనంపై నియంత్రణ కోల్పోయి.. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఓ లారీని వెనుక నుంచి ఢీకొట్టి తీవ్రంగా గాయపడింది. తన ద్విచక్రవాహనంతో సహా ఆ లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన ఆమె అలానే ప్రాణాలు కోల్పోయింది. ఖమ్మం జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. సత్తుపల్లికి చెందిన మోరంపూడి స్వర్ణలత (56), రామకోటేశ్వరరావు దంపతులకు కుమార్తె నాగశ్రీ, కుమారుడు నాగశ్యామ్ ఉన్నారు. నాగశ్రీ అమెరికాలో స్థిరపడగా శ్యామ్ హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం చేస్తున్నారు. బ్రెయిన్ ఆపరేషన్ జరగడంతో రామకోటేశ్వరరావు కొంతకాలంగా ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో స్వర్ణలత వ్యవసాయ పనులు కూడా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో దమ్మపేట మండలం రెడ్యాలపాడులోని పామాయిల్ తోటల వద్దకు ద్విచక్రవాహనంపై వెళ్లిన స్వర్ణలత తిరుగు ప్రయాణంలో తమ్మిలేరు వంతెన ఎక్కుతుండగా ఓ కుక్క అడ్డువచ్చింది. దీంతో వాహనంపై నియంత్రణ కోల్పోయిన స్వర్ణలత.. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టారు. లారీ వెనుక భాగంలో ఆమె ఇరుక్కుపోవడంతో అక్కడికక్కడే ప్రాణం విడిచారు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# రౌడీ షీటర్స్

## ఆగడాలు మితి మీరిపోతున్నాయి.




వేములవాడ క్రైం, అక్టోబరు27(సందేశం టైమ్స్):రౌడీ షీటర్స్ ఆగడాలు మితి మీరిపోతున్నాయి. మత్తుపదార్థాల మాయలో పడిన యువత కత్తిపోట్లు, దాడులకు తెగబడుతున్నారు. గంజాయి మత్తులో యువత పెడదారి పడుతుం ది. నిజామాబాద్‌లో దొంగతనాలకు పాల్పడి పోలీసులకు చిక్కిన రియాజ్ ఓ కానిస్టేబుల్‌ను దారుణంగా హత్యచేయడాన్ని పోలీసులు సవాల్‌గా తీసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోనూ పోలీసులు రౌడీ షీటర్లపై నిఘా పెంచారు. రౌడీ షీట్స్ కదలికలను గమనిస్తున్నారు. ఇటీవల జిల్లాలో జరిగిన హత్యలు బెంబే లెత్తిస్తున్నాయి. ఈ హత్యలను పోలీసులు ఛేదిస్తున్నప్పటికీ నేరాలు ఆగ డం లేదు. గత పదినెలల్లో జిల్లా వ్యాప్తంగా 10హత్యలు జరిగాయి. ఈ నేప థ్యంలో జిల్లాలో 121 రౌడీ షీట్స్ తెరిచారు. మరో 3 పీడీ యాక్ట్ అమలు చేశారు. ఇందు లో సిరిసిల్ల-19, ఇల్లంతకుంట-16, ముస్తాబాద్-11, తంగళ్లపల్లి-9, ఎల్లారెడ్డిపేట-8, గంభీరావుపేట -2, వీర్నపల్లి-3, వేములవాడ టౌన్ -17, వేములవాడ రూరల్-10, బోయిన్‌పల్లి-6, చందుర్తి-11, కోనరావుపేట-8, రుద్రం గి-1 రౌడీ షీట్స్ ఓపెన్ చేశారు.వేములవాడ పట్టణ శివారులోని చెక్కపల్లి రహదారిలోని ఓ మిల్లు వద్ద పని చేసే ఇద్దరు కూలీల మధ్య ఘర్షణ తలెత్తి ఓ కూలిని హత్యచేశారు. వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్ చెరువు వెనుకాల మద్యం మత్తులో ఓ వ్యక్తిని బండరాయితో బాది చంపేశారు. చందుర్తి మండల కేంద్రంలో భూ వ్యవహారంలో బొల్లు మల్లవ్వ అనే వృద్ధురాలును యువకుడే దారుణంగా హతమార్చాడు. సెప్టెంబరు 19న రాత్రి సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన ప్రముఖ రియ ల్టర్ సిరిగిరి రమేశ్(55)ను దారుణంగా హత్యచేసి వేములవాడ నందికమాన్ వద్ద వదిలేసి వెళ్లారు. ఇదేవిధంగా ఈనెల 6న వేములవాడలో భానుప్రకాశ్ అనే యు వకుడిపై కత్తిపోట్లకు పాల్పడ్డారు.

ఆగని నేరాలు..

జిల్లాలో జరిగిన పలు హత్యలను పోలీసులు ఛేదిస్తున్నప్పటికీ నేరాలు ఆగడం లేదు. ఇటీవల జరిగిన రియల్టర్ హత్య కేసులో వెంకటేశ్, రవి, శివ అనే నిందితు లను అరెస్ట్‌చేశారు. చందుర్తి మండల కేంద్రంలో జరిగిన వృద్ధురాలు హత్య కేసు లోనూ మనోజ్ అనే యువకుడిని అరెస్ట్‌చేయడమే కాకుండా పీడి యాక్ట్ అమలు చేశారు.

# గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌ను ముందే గుర్తించే వీలు



హైదరాబాద్ సిటీ, అక్టోబరు27(సందేశం టైమ్స్)::గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రావడానికి ముఖ్యకారణం.. హ్యూమన్ పాపిలోమా వైరస్. దాని బారిన పడిందీ లేనిదీ తెలుసుకోవడానికి ఇకపై మహిళలు ఆస్పత్రులకో, డయాగ్నస్టిక్ సెంటర్లకో వెళ్లక్కర్లేదు! ఇంట్లోనే.. నెలసరి రక్తంతో స్వీయ నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించచి పరీక్ష చేయించుకోవచ్చు! గుజరాత్‌కు చెందిన ఐయోటా అనే కంపెనీ అభివృద్ధి చేసిన 'ఎం-స్ట్రిప'తో ఇది సాధ్యమవుతుంది. గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రిలోని ఆంకాలజీ విభాగం.. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో 'పింక్ పిక్నిక్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఈ స్ట్రిప్‌ను ఆవిష్కరించారు. రుతుస్రావం సమయంలో ఉపయోగించే శానిటరీ ప్యాడ్‌పై వచ్చే రక్తం మీద ఈ స్ట్రిప్ పెడితే చాలు. అది ఆ రక్తనమూనాలను సేకరిస్తుందని.. దాన్ని అయోటా కంపెనీకి సంబంధించిన సిబ్బందికి అందజేస్తే, వారు ల్యాబ్‌లో పరీక్షించి హెచ్‌పీవీ బారిన పడిందీ లేనిదీ నిర్ధారిస్తారని.. ఆంకాలజిస్ట్ డాక్టర్ భవ్య వివరించారు. అలాగే.. ఈ పింక్ పిక్నిక్ కార్యక్రమంలో పలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. రొమ్ములను పరీక్షంచుకోవడంపై అవగాహన కల్పించేందుకు ఒక స్టాల్‌ను ఏర్పాటు చేయగా.. కస్టమైజ్డ్ బ్రాసరీలను తయారు చేసే బెంగళూరు కంపెనీ 'బ్యాండ్స్ అండ్ కప్స్' ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. అలాగే గతంలో రొమ్ము క్యాన్సర్ బారిన పడి, శస్త్రచికిత్స, ఇతర చికిత్సలు చేయించుకున్న తర్వాత పూర్తి ఆరోగ్యంతో జీవిస్తున్న పలువురు మహిళలు తమ విజయగాథలను వివరించారు. కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు, యూనిట్ రీజనల్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి, మెడికల్ డైరెక్టర్ అంకిత చావ్లా, వైద్యులు పవన్ జొన్నాడ, మేకల లక్ష్మారెడ్డి, వి.ప్రద్యోత్‌రెడ్డి పాల్గొన్నారు

# నిర్లక్ష్యంగా ఉంటే ఇంటికే!



హైదరాబాద్, అక్టోబరు27(సందేశం టైమ్స్):: ప్రజలకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఆస్పత్రుల సూపరింటెండెంట్లపై సర్కారు సీరియస్‌గా ఉంది. ఇలాంటి వారిపై చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇటీవలి కాలంలోనే ఏకంగా ఏడుగురు బోధనాస్పత్రుల సూపరింటెండెంట్లకు వైద్య ఆరోగ్యశాఖ షాక్ ఇచ్చింది. విధి నిర్వహణలో అలసత్వం, అవినీతి ఆరోపణలు, రోగుల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఆస్పత్రుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వంటి కారణాలలో వారిపై చర్యలు తీసుకుంది. కొందరిని సస్పెండ్ చేయగా.. మరికొందరికి ఎలాంటి పోస్టింగ్‌లు ఇవ్వకుండా పక్కనపెట్టింది. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమంటూ సర్కారు సంకేతాలిచ్చింది. ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఇంటికి పంపుతామన్న గట్టి హెచ్చరిక చేసింది. రోగులు ఇబ్బందిపడే పరిస్థితి తెస్తే ఎంతటి వారి విషయంలోనైనా కఠినంగా ఉంటామని తేల్చి చెప్పింది. ఆస్పత్రుల సూపరింటెండెంట్లపై చాలా సీరియస్‌గా ఉన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వారి పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. బోధనాస్పత్రుల్లో పాలన వ్యవహారాలపై హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, వైద్యవిద్య సంచాలకుడు డాక్టర్ నరేంద్రకుమార్‌తో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించినా ఏమాత్రం మారని వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏడుగురు సూపరింటెండెంట్లపై చర్యలు తీసుకోవడం పరిస్థితికి నిదర్శనం. ఈ నెల 25న వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్‌పై సర్కారు వేటు వేసింది. ఆయన్ను ఆ పోస్టు నుంచి తప్పించింది. ఇటీవలికాలంలో ఎంజీఎంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు, వాటిని పరిష్కరించడంలో సూపరింటెండెంట్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని సర్కారు భావించింది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వేములవాడ టౌన్, అక్టోబరు27(సందేశం టైమ్స్):: రైతుల సంక్షమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బాల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో ఎవరైన అవినీతి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఈవో మిట్ట లక్ష్మణ్ డైరేక్టర్‌లు ఖమ్మం గణేష్, కత్తి కనుకయ్య, సంఘస్వామి యాదవ్, పుల్కం రాజు, అం బాటి చంద్రశేఖర్, పులి రాంబాబు, నాగుల విష్ణు ఉన్నారు.




# క్రీడావార్తలు




## అంతర్గత బ్లీడింగ్..

## శ్రేయస్ అయ్యర్‌కు ఐసీయూలో చికిత్స




ఇంటర్నెట్ డెస్క్: ఆస్ట్రేలియాతో మూడో వన్డే సందర్భంగా గాయపడ్డ శ్రేయస్ అయ్యర్‌కు ప్రస్తుతం ఐసీయూలో చికిత్సను అందిస్తున్నారు. మ్యాచ్‌లో క్యాచ్‌ను పట్టే సమయంలో కిందపడినప్పుడు అతడి పక్కటెముకలకు గాయమైన విషయం తెలిసిందే. తొలుత డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం శ్రేయస్‌ను బీసీసీఐ సిబ్బంది వెంటనే సిడ్నీలో ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో అంతర్గతంగా బ్లీడింగ్ అవుతున్నట్టు తాజాగా గుర్తించిన వైద్యులు శ్రేయస్‌ను ఐసీయూలోకి మార్చారుమరికొన్ని రోజుల పాటు అతడిని ఐసీయూలోనే పెట్టి చికిత్స అందించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. బ్లీడింగ్ కారణంగా ఇన్ఫెక్షన్ పెరగకుండా వైద్యులు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెప్పాయి. క్యారీ కొట్టిన బంతిని క్యాచ్ పట్టే క్రమంలో శ్రేయస్ వెనక్కి పరిగెడుతూ నేలను బలంగా తాకాడు. ఈ క్రమంలో అతడి పక్కటెముకలకు గాయమైంది. డ్రెసింగ్ రూమ్‌లో బీసీసీఐ వైద్య సిబ్బంది అతడి పరిస్థితిని గమనించాక వెంటనే ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉంది శ్రేయస్ మూడు వారాల్లో కోలుకుంటాడని తొలుత భావించారు. అయితే, అంతర్గతంగా రక్తస్రావం అవుతున్న నేపథ్యంలో అతడు పూర్తిగా కోలుకునేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. మరో వారం పాటు శ్రేయస్ ఆసుపత్రిలోనే ఉండే అవకాశం ఉంది. తరువాత ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యులు శ్రేయస్‌ను ఇండియాకు పంపించే విషయంపై ఓ నిర్ణయం తీసుకుంటారు.

## అక్షర్‌పై బుమ్రా సరదా ట్రోలింగ్

టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఇప్పటికే మూడు వన్డేల సిరీస్ ముగిసింది. ఇందులో ఆతిథ్య జట్టు ఆసీస్ 2-1 తేడాతో సిరీస్ సొంతం చేసుకుంది. అయితే బుధవారం నుంచి ఆసీస్‌తోనే ఐదు టీ20(%ు%20)ల సిరీస్ మొదలు కానుంది. ఈ క్రమంలో టీమిండియా ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌తో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్షర్ పటేల్‌కు సంబంధించిన ప్రమోషనల్ వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. దానికి కారణం స్టార్ పేసర్ బుమ్రా కామెంట్‌తో ట్రోలింగ్ చేయడమే. బుమ్రా స్పందనకు అక్షర్ కూడా సరదాగా కౌంటర్ ఇచ్చాడు.

ఇంతకీ ఏం జరిగిందంటే?

ఓ కంపెనీకి చెందిన యాడ్‌లో అక్షర్ పటేల్ నటించాడు. ఆ వీడియోను చూసిన బుమ్రా.. 'కిడ్నీ టచింగ్ యాక్టింగ్' అని నవ్వుతున్న ఎమోజీలను పెట్టాడు. దానికి రియాక్ట్ అయిన అక్షర్.. 'థాంక్స్ బ్రో. వచ్చేసారి నా యాక్టింగ్ నీ మునివేళ్లను తాకేలా ఉంటుంది' అని సమాధానం ఇచ్చాడు. ఈ సంభాషణ కూడా నెట్టింట వైరల్‌గా మారింది.

జంపా స్థానంలో సంఘా..

భారత్‌తో ఆసీస్ ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. దీని కోసం ఆడమ్




జంపా స్థానంలో తన్వీర్ సంఘాను ఆసీస్ రీప్లేస్ చేసింది. వ్యక్తిగత కారణాలతో ఆడమ్ జంపా ఈ సిరీస్‌కు దూరం కానున్నాడు. జంపా సతీమణి హారియట్ రెండో బిడ్డకు జన్మనివ్వనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం టీ20 మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 1.45గంటలకు మొదలవుతాయి.

## రోహిత్ మనసును చదివిన మెజీషియన్




ఇంటర్నెట్ డెస్క్: ఆస్ట్రేలియా పర్యటన నుంచి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ స్వదేశానికి వచ్చేశాడు. మూడో వన్డేలో సెంచరీతో చెలరేగిన రోహిత్.. సిడ్నీ కి సెలవంటూ ఆసీస్ అభిమానులను ఉద్దేశించి పోస్ట్ పెట్టాడు. అయితే అంతకంటే ఓ ఆసక్తికరమైన వీడియో ఒకటి సోషల్ మీడియా లో తెగ వైరల్ అవుతోంది. రోహిత్ శర్మ మదిలో ఏమనుకుంటున్నాడో ఓ మెజీషియన్ చెప్పడమే దీనికి కారణం. అందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా క్రికెటర్లు, టీవీ రిపోర్టర్లు,స్నేహితులు ఉండటం గమనార్హం.ఆసీస్‌ను వీడే ముందు సన్నితులకు రోహిత్ శర్మ పార్టీ ఇచ్చాడు. ఈ సందర్భంగా మెజీషియన్ ఆనంద్ ఓ తమాషా చేసి చూపించాడు. దానిని చూసి అందరూ షాక్ అయ్యారు. మెజీషియన్ ఆనంద్.. రోహిత్‌ను తన మనసులోనే ఇటీవల మాట్లాడని ఓ వ్యక్తి పేరును తలచుకోమని సూచించాడు. రిలాక్స్‌గా ఉంటూ ముందుకు చూడమని రోహిత్‌కు చెప్పాడు. రోహిత్ కూడా ఓ పేరును పదేపదే అనుకున్నాడు.శర్మ తలచుకున్న పేరును చెబుతున్నానంటూ మొబైల్ ఫోన్‌లో మిగతా వ్యక్తులకు కనిపించేలా ఆనంద్ రాసి చూపించాడు. అప్పుడే ఎవరూ చెప్పవద్దని కోరాడు. చివరికి రోహిత్ వైపు తిరిగిన ఆనంద్.. 'మీరు తలచుకున్న పేరు ఏంటో చెప్పండి' అని అడిగాడు. దానికి స్పందించిన రోహిత్ 'అజాన్' అని చెప్పగానే మిగిలినవారంతా ఆశ్చర్యపోయారు. అయితే ఇక్కడే అసలు ఆ అజాన్ ఎవరు? అనే చర్చ మొదలైంది.

## సెలెక్టర్లపై అసంతృప్తి వ్యక్తం చేసిన రహానే!

క్రీడా వార్తలు: బీసీసీఐ సెలెక్షన్ కమిటీ తీరుపై టీమిండియా మాజీ ప్లేయర్ అజింక్యా రహానే అసంతృప్తి వ్యక్తం చేశాడు. దేశవాళీ క్రికెట్ లో నిలకడగా రాణిస్తున్నా.. వయస్సు ఎక్కువని తనను సెలెక్టర్లు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆటగాడి ఫామ్ కాకుండా వయసును చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాజాగా చత్తీస్‌గఢ్‌తో జరిగిన రంజీ మ్యాచ్‌లో అజింక్యా రహానే 159 పరుగులతో అదరగొట్టాడు. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అజింక్యా రహానే.. సెలెక్టర్ల తీరును తప్పుబడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు.రహానే మాట్లాడుతూ...'వయసు కేవలం అంకె మాత్రమే. అనుభవం కలిగిన ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తే జాతీయ జట్టుకు ఎంపిక చేయాలి. ఏజ్ ఏ మాత్రం ముఖ్యం కాదు. ఆడాలన్న కసి, తపన ముఖ్యం. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో నా అవసరం కనిపించింది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. కానీ బీసీసీఐ సెలెక్టర్లు నా ఏజ్ ను పరిగణలోకి తీసుకొని పక్కనపెట్టారు.



ఇది నన్ను చాలా బాధించింది.ఆస్ట్రేలియా ప్లేయర్ మైకేల్ హసీ 30 ఏళ్ల వయసులో అరంగేట్రం చేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడేందుకు అనుభవం చాలా ముఖ్యం. అందుకే ఆస్ట్రేలియాలో నా అవసరం ఉంటుందని అనుకున్నాను. నాలాంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రీఎంట్రీ ఇచ్చినప్పుడు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలి. జట్టులో నుంచి తప్పించేటప్పుడు కూడా సెలెక్టర్లు నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం దారుణం. గత నాలుగైదేళ్లుగా దేశవాళీలో ఆడుతున్నాను. నిలకడగా రాణిస్తున్నా' అని రహానే చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం రహానే వయస్సు 37 ఏళ్లు.

## వేధింపుల ఘటన.. నవీ ముంబైలో భారీగా భద్రతా ఏర్పాట్లు




ఆస్ట్రేలియాకు చెందిన మహిళా క్రికెటర్లపై నాలుగు రోజుల క్రితం ఓ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా సౌతాఫ్రికాతో మ్యాచ్ సందర్భంగా ఇండౌర్‌కు వచ్చిన మహిళా క్రికెటర్లు కేఫే కోసం బయటకు వెళ్తుండగా ఓ ఆకతాయి బైక్‌పై ఇద్దరిని వెంబడిస్తూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మాజీ క్రికెటర్లు ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం మహిళల వన్డే ప్రపంచ కప్ సెమీస్ దశకు చేరుకుంది. అక్టోబర్ 29,30 తేదీల్లో రెండు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. అందులో ఒకటి నవీ ముంబై, మరోటి గౌహతి వేదికగా జరుగుతాయి. కాగా నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్ కూడా ఇక్కడే జరుగుతుండటంతో పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా చర్యలు చేపట్టారు. ఈ మేరకు తమ ఏర్పాట్ల గురించి మహారాష్ట్ర పోలీస్ అధికారి వివరాలను వెల్లడించారు.'కేవలం మ్యాచ్‌లు ఉన్నప్పుడే మాత్రమే కాదు.. ప్రపంచ కప్ ఆరంభం నుంచే సెక్యూరిటీని కట్టుదిట్టం చేశాం. మహిళా క్రికెటర్లు ఉన్న హోటల్స్ వద్ద గార్డులను నియమించాం. వారు మైదానం నుంచి హోటళ్ల గదికి వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ కేటాయించాం. గ్రౌండ్ వద్ద కూడా 600 మందిని ఉంచాం. అందులో 75 మంది అధికారులు కాగా మిగిలిన వారంతా కానిస్టేబుళ్లు. ఎవరైనా ప్లేయర్ బయటకు వెళ్లాలని అనుకున్నప్పుడు మాకు సమాచారం అందిస్తే రక్షణ కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ ఘటన జరిగిందనే కాకుండా.. ఆటగాళ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాం. అయితే కొందరు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే బయటకు వెళ్తున్నారు. అప్పుడే సమస్యలు ఎదురవుతున్నాయి. అలా కాకుండా ఎక్కడికైనా వెళ్లాలనుకుంటే మాకు ఆ విషయం చెబితే భద్రత విషయం మేం చూసుకుంటాం' అని మహారాష్ట్ర పోలీసుల అధికారి తెలిపారు. మరోవైపు అక్టోబర్ 30న ఆసీస్‌తోనే టీమిండియా రెండో సెమీస్‌లో తలపడనుంది.

## భారత్‌తో టెస్ట్ సిరీస్.. దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు ఇదే..



నవంబర్ నెలలో దక్షిణాఫ్రికా జట్టు భారత పర్యటనకు రాబోతోంది. ఈ పర్యటనలో దక్షిణాఫ్రికా జట్టు టీమిండియాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడబోతోంది. ఈ నేపథ్యంలో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం 15 మందితో కూడిన జట్టును దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తాజాగా ప్రకటించింది గాయం కారణంగా ఇటీవలి పాకిస్థాన్ సిరీస్‌కు దూరంగా ఉన్న రెగ్యులర్ కెప్టెన్ తెంబా బవుమా తిరిగి వచ్చాడు భారత్‌తో టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. పాక్ సిరీస్‌లో ఆడిన చాలా మంది ఆటగాళ్లు టీమిండియాతో జరిగే టెస్ట్ మ్యాచ్‌ల్లో కూడా ఆడబోతున్నారు. కాగా, తొలి టెస్ట్ నవంబర్ 14 నుంచి 18 వరకు కోల్‌కతాలో, రెండో టెస్ట్ నవంబర్ 22 నుంచి 26 వరకు గువాహటిలో జరగబోతున్నాయి.దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు: తెంబా బవుమా (కెప్టెన్), కార్బిన్ బాష్, డెవిల్డ్ బ్రెవిస్, టోని డి జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హార్మర్, మార్కో యెన్సెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్‌క్రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముత్తుస్వామి, కగిసో రబాడా, ర్యాన్ రికెల్‌టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరినె.

## రోహిత్‌కే 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు!




ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ముగిసింది. ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. అయినప్పటికీ భారత స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫామ్‌లోకి అభిమానులకు సంతోషం కలిగించే విషయమే. రోహిత్ శర్మ తొలి వన్డేలో నిరాశపరిచినా.. తర్వాత హాఫ్ సెంచరీ, సెంచరీ సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయినా.. మూడో వన్డేలో అర్ధ శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలో భారత డ్రెస్సింగ్ రూమ్ 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును మేనేజ్‌మెంట్ ప్రకటించింది. మాజీ కెప్టెన్, ఓపెనర్ రోహిత్ శర్మనే ఈ అవార్డు వరించింది. మూడో వన్డేలో సెంచరీ చేసిన అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు కూడా వచ్చాయి.ఈ సందర్భంగా రోహిత్‌పై గంభీం ప్రశంసల వర్షం కురిపించాడు. దీనికి సంబంధించిన వీడియో బీసీసీఐ( తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. 'శుభ్‌మన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు రోహిత్ నిర్మించిన భాగస్వామ్యం అత్యంత కీలకమైంది. ఆ తర్వాత విరాట్-రోహిత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశారు. రోహిత్ సెంచరీతో మెరిశాడు. చివరి వరకు క్రీజ్‌లో ఉండి మ్యాచ్‌ను ముగించడం పెద్ద విషయం. ఛేజింగ్‌లో మనమెంత దూకుడుగా ఉంటామో మరోసారి చూపించాం. ఇక ఈ మ్యాచ్‌లో మన బౌలింగ్ కూడా బాగుంది. ఆసీస్ తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 63 పరుగులు చేసింది. కానీ సరైన సమయంలో విజృంభించిన మన బౌలర్లు ఆసీస్‌ను కట్టడి చేశారు. హర్షిత్ రాణాను ప్రత్యేకంగా అభినందించాలి. మంచి స్పెల్ వేసి బ్యాటర్లు చుక్కలు చూపించాడు. ముమ్ముందు ఇలాగే కొనసాగాలని సూచిస్తున్నా. నిరంతరం శ్రమిస్తూ న్యాయ్యమైన బౌలింగ్ వేయాలని మాత్రమే చెప్పగలను' అని గంభీర్ తెలిపాడు.అవార్డును కండీషనింగ్ కోచ్ అడ్రియన్ లె రౌక్స్ చేతుల మీదుగా రోహిత్ శర్మ అందుకున్నాడు.' నా కెరీర్‌లో ఓ సిరీస్ కోసం ఎప్పుడూ కూడా నాలుగైదు నెలలు ప్రిపేర్ అవ్వలేదు. కానీ ఇప్పుడు ఆసీస్‌తో వన్డే సిరీస్ కోసం ప్రాక్టీస్ చేశా. దీనిని సరిగ్గా వినియోగించుకోవాలని భావించా. నా శైలిలోనే ఆడాలని నిర్ణయించుకున్నా. మిగిలిన కెరీర్‌లో జట్టు కోసం ఏం చేయగలనో ఆలోచించా. అలా చేయాలంటే ముందు నేను బాగా సన్నద్ధం కావాలి.

# బిజినెస్



## సూచీలకు భారీ లాభాలు..

## ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే

అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, భారత్‌-అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదిరే సూచనలు మదుపర్లలో విశ్వాసాన్ని పెంచాయి. విదేశీ మదుపర్ల ఆసక్తి, మెటల్, గ్యాస్, ఆయిల్ రంగాల్లో కొనుగోళు దేశీయ సూచీల్లో జోష్ నింపాయి. దీంతో సోమవారం దేశీయ సూచీలు భారీ లాభాలను ఆర్జించాయి. దాదాపు అన్ని రంగాలు లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి. ముఖ్యంగా హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళు సూచీలను పరుగులు పెట్టించడంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. గత సెషన్ ముగింపు (84, 211)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 80 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా లాభపడి 84, 932 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు 566 పాయింట్ల లాభంతో 84, 778 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 170 పాయింట్ల లాభంతో 25, 966 వద్ద స్థిరపడింది %సెన్సెక్స్‌లో బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోఫోర్జ్, బీపీసీఎల్, పీబీ ఫిన్‌టెక్, వోడాఫోన్ ఐడియా




మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి . ఎస్బీఐ కార్డ్, బ్రిటానియా, ఎస్ఆర్ఎఫ్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, దివీస్ ల్యాబ్స్ మొదలైన షేర్లు నష్టాలలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 548 పాయింట్ల లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 414 పాయింట్ల లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.25గా ఉంది.

## మరింత దిగువకు బంగారం ధరలు..




ఇంటర్నెట్ డెస్క్: ఊహించినట్టుగానే సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే బంగారం ధరలు మరింతగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌లల్లో పసిడి ధరల తగ్గుదల, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, డాలర్ బలపడుతుండటం వెరసి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో నేడు ట్రేడింగ్ మొదట్లో పసిడి ధరలు తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 1140 మేర తగ్గి రూ. 1,24,480కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1050 మేర తగ్గి రూ.1,14,100 వద్ద తచ్చాడుతోంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి %అంతర్జాతీయ మార్కెట్‌లల్లో కూడా పసిడి ధరలు తిరోగమనంలో పయనిస్తున్నాయి. ఔన్స్ బంగారం (24 క్యారెట్) స్పాట్ ధర రూ.0.7 శాతం మేర క్షీణించి 4,082.77 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర కూడా 1 శాతం మేర తగ్గి 4,095.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నేటి ట్రేడింగ్ ముగిసే సమయానికి ధరలు మరింత తగ్గే ఛాన్సుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య సానుకూల వాతావరణంలో వాణిజ్య చర్చలు జరుగుతుండటంతో సురక్షిత పెట్టుబడి సాధనాలైన పసిడి, వెండికి డిమాండ్ తగ్గుతోందని నిపుణులు చెబుతున్నారు. ప్రామాణిక వడ్డీ రేట్ల కోత విషయంలో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తీసుకునే నిర్ణయం గురించి మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త నెమ్మదించంతో కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్లల్లో 25 బేసిస్ పాయింట్ల మేర కోత విధించే అవకాశం ఉంది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ జపాన్ మాత్రం వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంది.

గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. వార్త రాస్తున్న సమయానికి ధరల వివరాలు పైన తెలిపిన విధంగా ఉన్నాయి. కాబట్టి బంగారం కొనుగోలు చేసే ముందు.. ధరలు మళ్లీ ఒకసారి పరిశీలించుకోగలరు.

## బులియన్ మార్కెట్లో అనిశ్చితి




న్యూఢిల్లీ: బులియన్ మార్కెట్లో ఈ వారం కూడా ధరల పతనం కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. గత సోమవారం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) మేలిమి (24 క్యారట్స్) బంగారం రికార్డు స్థాయిలో 4,398 డాలర్లకు (సుమారు రూ.3.87 లక్షలు) చేరింది. ఆ మరుసటి రోజే గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు 266.4 డాలర్లు (6.11%) పడిపోయింది. వెండిదీ ఇదే పరిస్థితి. ఈ నెల 17న ఔన్స్ వెండి ధర రికార్డు స్థాయిలో 53,76 డాలర్లను తాకింది. ఈ నెల 21న ఈ ధర 47.12 డాలర్లకు పడిపోయింది.

గత వారం బంగారం, వెండికి దేశీయ మార్కెట్ కూడా కలిసి రాలేదు. గత వారం 10 గ్రాముల మేలిమి బంగారం ఒక దశలో రూ.1.32 లక్షలకు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. కిలో వెండి ధరా రూ.1.90 లక్షలు తాకింది. వారాంతానికల్లా లాభాల స్వీకరణతో రూ.1.70 లక్షలకు దిగొచ్చింది. ఎంసీఎక్స్ ఫ్యూచర్స్‌పైనా ఈ ప్రభావం కనిపిస్తోంది. డిసెంబరులో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల మేలిమి బంగారం గత వారం రూ.3,557 (2.8%) నష్టంతో ముగిసింది. వెండిదీ ఇదే పరిస్థితి. ఎంసీఎక్స్‌లో డిసెంబరులో డెలివరీ ఇచ్చే కిలో వెండి ధర గత వారం రూ.9,134 (5.83%) నష్టపోయింది.

దిద్దుబాటు తాత్కాలికమే

అయితే బంగారం, వెండి ధరల్లో ఈ దిద్దుబాటు తాత్కాలికమేనని మార్కెట్ వర్గాల అంచనా. దీర్ఘకాలానికి చూస్తే ఈ రెండు లోహాలకు ?ఢోకా లేదని నిపుణులు చెబుతున్నారు. 'గత వారం బంగారం, వెండి ధరలు తీవ్ర దిద్దుబాటుకు లోనయ్యాయి. అయినా దీర్ఘకాలిక పెట్టుబడులకు ఈ రెండు లోహాలు ఇప్పటికే అనుకూలంగానే ఉన్నాయి' అని ప్రముఖ బ్రోకరేజీ సంస్థ ఎమ్కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ అనలిస్ట్ రియా సింగ్ తెలిపారు.

మరింత దిద్దుబాటు?

ఈ వారం కూడా లాభాల స్వీకరణతో బంగారం, వెండి ధరలు మరింత దిద్దుబాటుకు లోనవుతాయని మార్కెట్ వర్గాల అంచనా. ఈ నెల 28-29న జరిగే అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడ్ రిజర్వ్ సమావేశం, ఈ నెల 30న జరిగే యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ) సమావేశాల్లో వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు వచ్చే కొద్ది రోజులు బులియన్ మార్కెట్‌ను నడిపిస్తాయని మార్కెట్ వర్గాల అంచనా. ఈ రెండు సంఘటనలకు తోడు గురువారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్-చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగే భేటీతో రెండు దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య యుద్ధం చల్లబడుతుందని భావిస్తున్నారు. భారత-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) చర్చలు కూడా దాదాపు ఒక కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు ఈ వారం మరో 5% వరకు పతనమయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.

## ఎస్‌బీఐలో మరో 3500 ఆఫీసర్ల కొలువులు

న్యూఢిల్లీ: దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంక్ (ఎస్‌బీఐ) తన వ్యాపార, ఖాతాదారుల సేవలను మరింత విస్తృతం చేస్తోంది. ఇందుకోసం వచ్చే ఐదు నెలల్లో మరో 3,500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీఓ) పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం మూడు దశల పరీక్ష తర్వాత వీరి ఎంపిక ఉంటుందని ఎస్‌బీఐ డిప్యూటీ ఎండీ (హెచ్ఆర్) కిశోర్ కుమార్ పోలుదాసు చెప్పారు. ఈ ఏడాది జూన్ నాటికే 505 పీఓ పోస్టుల భర్తీ పూర్తయిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆఫీసర్లు, క్లరికల్ పోస్టులతో కలుపుకుని 18,000 పోస్టులు భర్తీ చేయబోతున్నట్టు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ఇంతకు ముందే ప్రకటించారు. ఐటీ, సైబర్ సెక్యూరిటీ విభాగాల కోసం ఎస్‌బీఐ ఇప్పటికే 1,300 నిపుణుల నియామకం పూర్తి చేసింది.

## ఆచితూచి వ్యవహరించండి

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం ఆటుపోట్లకు లోనయ్యే అవకాశం ఉంది. మారుతున్న అంతర్జాతీయ రాజకీయ సమీకరణాలు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం, అనిశ్చితి ఇందుకు కారణాలు. మరోవైపు మదుపరులు కూడా కొనుగోళ్లకు పెద్దగా ఆసక్తి చూపించటం లేదు. ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించటం మంచిది.టాటా ఎలెక్సీ: రెండేళ్లుగా పతనమవుతూ వస్తున్న ఈ షేరు ప్రస్తుతం కీలకమైన మద్దతు స్థాయికి చేరుకుంది. ఇక్కడ కాస్త బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. గత శుక్రవారం రూ.5,544 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.5,500 స్థాయిలో అక్యుములేట్ చేసుకుంటూ రూ.5,750/6,250 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. స్టాప్‌లాస్ రూ.5,380.మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్స్: ఈ కౌంటర్ ఆరు నెలలుగా అప్‌ట్రెండ్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం బ్రేకౌట్ అయ్యింది. పైగా రిలేటివ్ స్ట్రెంత్ మెరుగ్గా ఉంది. గత శుక్రవారం రూ.1,036 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,080/1,150 టార్గెట్ ధరతో రూ.1,020 వద్ద పడుతున్నప్పుడు కొనుగోలు చేయాలి. రూ.990 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.టాటా కన్స్యూమర్: ఏడాది గరిష్ఠాన్ని బ్రేక్ చేసిన ఈ కౌంటర్ ప్రస్తుతం పుల్‌బ్యాక్ అయ్యింది. గత శుక్రవారం




రూ.1,896 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,860 శ్రేణిలో ప్రవేశించి రూ.2,050/2,100 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. స్టాప్‌లాస్ రూ.1,810.భారత్ డైనమిక్స్ లిమిటెడ్: గత ఆరు నెలలుగా డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తున్న ఈ కౌంటర్‌లో ప్రస్తుతం బేస్ ఏర్పడుతోంది. ట్రెండ్ రివర్సల్ అయ్యే అవకాశం ఉంది. రక్షణ రంగం మళ్లీ పుంజుకుంటుండటంతో మదుపరులు మళ్లీ ఆసక్తి కనబరుస్తున్నారు. గత శుక్రవారం రూ.1,544 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,500 ఎగువన పొజిషన్ తీసుకుని రూ.1,650/1,800 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.1,450 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.కేపీఐటీ టెక్నాలజీస్: రెండేళ్లుగా జీరో రిటర్నులు ఇచ్చిన ఈ కౌంటర్ ఏడాది కాలంగా డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తోంది.

## ఏఐ ఇన్‌ఫ్రాపై రిలయన్స్

న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ కృత్రిమ మేధ (ఏఐ) మౌలిక వసతులపై దృష్టి సారిస్తోంది. రాబోయే కొన్నేళ్లలో ఒక గిగావాట్ డేటా సెంటర్ ప్రారంభించడం సహా ఏఐ మౌలిక సదుపాయాలపై 1,200 నుంచి 1,500 కోట్ల డాలర్ల (రూ.1.03-1.29 లక్షల కోట్లు) ఇన్వెస్ట్ చేయనుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. రిలయన్స్ ఇంటలిజెన్స్ పేరిట ఒక కొత్త




అనుబంధ సంస్థ ప్రారంభించడంతో పాటు వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా తాము ఏఐకి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు గత ఆగస్టులో జరిగిన వాటాదారుల సమావేశంలో అంబానీ తెలిపారు. రిలయన్స్ ప్రతి దశాబ్దికి ఒకసారి తన సామ్రాజ్యాన్ని అప్పటి పరిస్థితులకు అనుగుణంగా పునర్నిర్మించుకుంటుందని, ఇప్పుడు కంపెనీ ఈక్విటీ కథనాన్ని ఏఐ పునర్నిర్మించనుందని మోర్గాన్ స్టాన్లీ ఆ నివేదికలో తెలిపింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006